SALTOC Project
Title: Āndhrasacitra vārapatrika
Imprint: Vijayawada: S. Nageswara Rao
OCLC: 6664526
Volume 72, number 2 (Sep 22, 1978)
TOC Supplied by: University of Texas Libraries

# ఆంధ్ర సచిత్ర వారపత్రిక

-78






# ఉత్తరాలు

## అట్టమీద బొమ్మ

8-9-78 తేదీ పత్రికలోని 49వ పేజీ కార్టూనులో "మీ చెముడూ మీరు మండి పోను" అని భర్తని భార్య అనడం సమంజసంగా లేదు.

1-9-78 తేదీపత్రిక ముఖచిత్రంలోని వాణిశ్రీ భంగిమ "దోడ్ డిఫికల్టు దేస్" అన్నట్టుగా ఉంది.

వి. భాస్కరరావు (బెల్లూరు)

* * *

8-9-78వ తేదీన 'విఘ్నేశ్వరుని నృత్యాంజలి' ముఖచిత్రంతో వెలువడిన మా అభిమాన వార పత్రిక చూడముచ్చటగా వుంది. "ఈనాటి వనితాలోకం" పుడుతూనే తెలివి మీరుతున్న పిల్లలు గురించి జొన్నలగడ్డ లలితాదేవిగారు చాల చక్కగా వ్రాసారు. వీడ్కోలు కథ అంతగా బాగులేదు. మోహనరూప మరియు రాగద్వేషాలు సీరియల్‌లు చాల చక్కగానడుస్తున్నవి. ఈ వారం కార్టూన్‌లు బాగున్నవి.

వెంకుమహంతి మన్మథ పట్నాయిక్.
గంటా ఉమాశంకర్ రెడ్డి, మహమ్మదు జహీర్ అహమ్మద్. (బరంపురం-1)

## కథలు

25-8-78 నాటి వై. విజయ ముఖచిత్రంతో వెలువడ్డ మీ (మా) ఆంధ్రపత్రికలో సీరియల్స్ రెండూ, రెండు ఆణిముత్యాలు. ఒకదానికంటే మరొకటి బాగుందనే రీతిలో సాగుతున్నాయి. కథలు రెండూ కూడా చాలా చాలా బాగున్నాయి. ముఖ్యంగా "కొత్తవెలుగు" కథ మాకెంతో ఆనందాన్నిచ్చింది. ఇంతబాగా ఈవారంపత్రికను తీర్చిదిద్దిన మీకు మా కృతజ్ఞతలెలా చెప్పుకోవాలి? కాని, ఈవారం పత్రికలో ఒకవిశేషం ఉంది. మే నెలలో జరిగిన ఉస్మానియా విశ్వవిద్యాలయ్ం ఎం.ఏ. పరీక్షలో సర్వ ప్రథమురాలుగా ఉత్తీర్ణులైన మృణాళినిగారి వయస్సు 21 సం॥రాలు అని ప్రచురించారు. 10వ తరగతికి 15 సం॥ ఖచ్చితంగా ఉండాలన్న మన విద్యా విధానంలో ఆమె 21 సం॥రాలకు ఎం. ఏ. పూర్తిచేసిందంటే ఎలానమ్మమంటారు? సినిమా నటీమణుల వయస్సులు తక్కువ రాసినా ఫర్వాలేదు.

మధు. చంద్ర, ప్రభాకర్, (నిజామాబాద్.)

* * *

1-9-78 వారపత్రికలో ప్రచురించిన "శ్రీవారి తీరు" అది తెలుగు కథేనా? రచయిత్రిగారు కథనంతటినీ ఇంగ్లీషులో రాసుంటే బాగుండేది! ప్రతీ పేరాలోను ఇంగ్లీషు పదం లేకుండా రాస్తే ఏం కష్టమొస్తుందో.

కె. ప్రసాదరావు (ధర్మవరం)


## ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు :
[1938—1972]
శుక్రవారం : 22-9-'78
కాళయుక్తినామ సం. భాద్రపద బ. షష్ఠి
సంపుటము 72 : సంచిక 2
సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ
*
పోస్టులో ఏడాది చందా రు. 41-60
ఆరు మాసాల చందా రు. 20-80
విడి ప్రతి వెల 75 పైసలు
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-520 003


## విషయానుక్రమణిక


అట్టమీద బొమ్మ:
శ్యామలీ
(ఫొటో : కాంతిలాల్ ఖత్రీ)

**కథలు :**

ఏడవకు ఏడవకు వెర్రినాగన్నా! ... 6
హద్దుమీరి నడచువారు ... 16
ఇరుకు ... 46

**సీరియల్ కథలు :**

రాగద్వేషాలు ... 11
మోహనరూప ... 20

**వ్యాసాలు, శీర్షికలు :**

ఉత్తరాలు-5, లోకం పోకడ-6, ధర్మపథం - 9, డాక్టర్ సలహాలు - 10, వంటలు - 15, సినిమా - 26, టి.వి.జి. పేజీ - 32, పాలాజీని డైరీ - 43, హైదరాబాద్ నోట్‌బుక్ - 45, సైన్సులో పరదాలు - 47, వారఫలం-50.